విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 20, సెప్టెంబరు -2024 4 పేజీలు

నారా లోకేష్‌తో మాలేపాటి కలియక

విశాలాంధ్ర-కావలి : విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా ఉండవల్లిలోని వారి నివాసంలో కలసిన రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ పార్టీ స్థితిగతుల గురించి మాలేపాటి సుబ్బానాయుడు గారు లోకేష్ బాబుకు సవివరంగా వివరించారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ “అన్నా.. నేను మీకు అండగా ఉంటానని” భరోసా ఇచ్చారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వీరితోపాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టండి- కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటివసతి, విద్యుత్ మొదలైన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు.పరిశ్రమలఏర్పాటులో వున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులుత్వరగామొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువు లోగా సమస్యలను పరిష్క రించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులను నిబంధనలమేరకు ఆమోదించాలన్నారు.దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో ఆయా పరి శ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకులచేత దర ఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంను పక్కాగా అమలు చేయా లన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించివారు మరింతఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధిచేసుకునేందుకు సహకరించాలన్నారు. యూనిట్లవిస్తరణ, మరొకయూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులందరికి పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారులసర్వేచేసిఎంతమేర రుణం అవసరమో తెలుసు కుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్,గోల్డ్,ఆఫ్‌సెట్, వెబ్‌ప్రింటింగ్,నోట్‌బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీయల్ బోర్డు, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జడ్ఎం శేఖర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపాధి కల్పనాఅధికారి వినయ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంలో అలసత్వం వద్దు

సంగం, ఆత్మకూరు, ఏఎస్ పేట పోలీసుస్టేషన్లను సందర్శించిన ఎస్పి కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :పప్రజా ఫిర్యాదులు, కేసుల పరిష్కారంలో అలసత్వం వహించరాదని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ గురువారం సంగం, ఆత్మకూరు, ఎఎస్‌పేట పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ల పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్‌లను,పరిధులు, భౌగోళిక స్థితిగతులు,రిసెప్షన్ గదిని పరిశీలించారు. పచ్చదనం పెంచాలని సూచించారు. స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేర శాంతి భద్రతల పరిస్థితులను ఎస్పీ పరిశీలించారు. అనుమానాస్పద మరణాలు, హత్య, లైంగిక, వరకట్న వేధింపుల కేసులపై పలు సూచనలు, అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇసుక అక్రమ రవాణా, దొంగతనాలు అరికట్టాలని ఆదేశాలు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, పాతనేరస్తులపై నిఘాపెంచాలని ఆదేశించారు. ఏఎస్ పేట దర్గాలో ఈ నెలలో జరగనున్నగంధమహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశాలు హైవేపై వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని తద్వారా మరణాలరేటు దాదాపుగా తగ్గుతాయని సూచించారు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధచూపాలని, బ్లాక్ స్పాట్‌లలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల పరిధిలోని గ్రామాలను సందర్శించి, ప్రజలతోమమేకమై, గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి,

2

న్యాయమూర్తి గారు.. మా మొర ఆలకించండి

విశాలాంధ్ర- కావాలి : బుడం గుంట కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కోలాటం వేస్తుండగా చిన్నపాటి గొడవ జరిగిందని దానికి న్యాయవాది జయ లక్ష్మి ఆమె అనుచరులు నరేష్, ఉషారాణి,శారద మాపై దాడి చేసి గాయపరిచారని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ మాకు న్యాయం చేయలేదని బాధితురాలు షేక్ సోనీ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ బుడంగుంట కాలనీలో జరిగిన చిన్న పార్టీ గొడవకు తనపై న్యాయవాది జయలక్ష్మి ఆమె అనుచరులు తీవ్రంగా కొట్టి గాయపరిచారని తెలిపారు. అయితే మమ్మల్నే కొట్టి మా మీదే కేసు నమోదు చేయించి నా భర్తను జైలుకు పంపించారని ఈ విషయంలో మేము ఎటువంటి తప్పు చేయలేదని విలపించారు. కావలి రూరల్ పోలీసులు న్యాయవాది జయలక్ష్మి వైపే మాట్లాడుతూ ఆమె న్యాయవాది అనే భావంతో మా పైనే కేసులు నమోదు చేసి మేము ఇచ్చిన ఫిర్యాదు కూడా తీసుకోలేదని ఆమె వాపోయింది. అలానే మాకు ఎవరైనా సాయం చేస్తున్న మా వైపు ఎవరైనా మాట్లాడుతున్నా వారిపై కూడా న్యాయవాది జయలక్ష్మి కేసు నమోదు చేపిస్తుందని దీంతో మమ్ములను పలకరించేందుకు కూడా కొందరు భయపడుతున్నారని తెలిపారు. న్యాయమూర్తులు అన్న , న్యాయవాదులు అన్న మాకు కుటుంబానికి గౌరవం ఉందని మేము చదువుకున్న వాళ్ళం కాదని ఏదైనా తప్పులు ఉంటే మమ్మల్ని మన్నించి న్యాయవాది జయలక్ష్మి నుంచి కాపాడాలని మా కేసును కూడా విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు తాళ్లూరు నాగమణి నల్లగండ్ల కిషోర్ పాల్గొన్నారు.

రెండు నెలల్లో ములుముడి -తాటిపర్తి రోడ్డుపూర్తి : ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరురూరల్ నియోజకవర్గ పరిధిలోనిసౌత్ మోపూరు సెంటర్లో 5 కోట్ల నిధులతో ములుముడి -తాటిపర్తి రోడ్డుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య, నెల్లూరు రూరల్ మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధుల ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధ్వానపు రోడ్ల గురించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా మాట్లాడి ఈరోడ్డకు రూ.5 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. భవిష్యత్తులో అంతిమంగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా మంచి లక్ష్యంతో సాగే నియోజకవర్గంగా నెల్లూరురూరల్ నియోజకవర్గం ఉంటుందన్నారు. ఈనెల 22వ తేదీన రసింహస్వామి పాదాల చెంతదేవరపాలెం గ్రామం నుంచి నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రతి గ్రామంలో కూడా నారా లోకేష్ ఆరోగ్య రక్ష వైద్య శిబిరంఉంటుందన్నారు. ప్రజలందరూ సద్వినియోగంచేసుకోండి. ఆరోగ్యశ్రీ క్రింద రాని వ్యాధులకు స్నేహితుల హాస్పిటల్స్ సహకారంతో ఉచితంగా వైద్యం చేయించే బాధ్యతనేను తీసుకుంటానన్నారు. ఒకే నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం అంటే ఆషామాషీ కాదన్నారు. నన్ను ఓడించేందుకు నా ప్రత్యర్థులందరూ ఒకటై,కోట్లు కుమ్మరించినా నెల్లూరు రూరల్ ప్రజలునన్నుగుండెల్లో పెట్టుకున్నారు.36వేలభారీమెజారిటితో నెల్లూరు రూరల్ ప్రజలు నన్ను గెలిపించారు.26 డివిజన్లు18 గ్రామాలలో ప్రతి డివిజన్, ప్రతి గ్రామంలో నాకే మెజారిటీ వచ్చిందని తెలిపారు.నాకు ఓటువేయని వారు,నాకు వ్యతిరేకంగా చేసిన వాళ్లకు కూడామీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి.నాచేతిలో ఉంటేచేసే దానికి మీకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడన్నారు.

నారాయణ విద్యా సంస్థ వరద తెలుగు రాష్ట్రాలకు రూ.5కోట్ల విరాళం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వరదబాధితులను ఆదుకోవడంలో నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తండ్రి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అడుగుజాడల్లో కుమార్తెలు సింధూర, షరణి నడుస్తూ ఆదర్శవంతంగా నిలిచారు. ప్రకృతి వైపరీత్యానికి గురైన రెండు తెలుగు రాష్ట్రాలను తమ వంతుగా ఆదుకునేందుకు 5 కోట్ల భారీ విరాళం ప్రకటించి సీఎం సహాయనిధికి అందజేసి మానవత్వాన్నిచాటుకున్నారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ సీఎంనారాచంద్రబాబునాయుడును నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు పొంగూరు సింధూర, పొంగూరు షరణి, ప్రెసిడెంట్ కె.పునీత్ కలిశారు. తమవంతుగా విజయవాడ వరద బాధితుల కోసం 2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. బాధిత ప్రజలను ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామని వారు భరోసా ఇచ్చారు. దీంతో సీఎం చంద్రబాబు నారాయణ విద్యా సంస్థల యాజమాన్యానికి అభినందించారు అదే విధంగా తెలంగాణా వరద బాధితుల సహాయార్థం నారాయణ విద్యా సంస్థల తరఫున 2.5 కోట్ల విరాళంఅందజేశారు.తెలంగాణా

2

కేసుల పరిష్కారంలో అలసత్వం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక అక్రమరవాణా,రోడ్డుప్రమాదాల గురించి,మహిళలు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతరచట్టాలు, శిక్షలు గురించి అవగాహన కల్పించాలి. శిధిలావస్థలో ఉన్న వాహనాలను కోర్టుఅనుమతితో వేలంవేయాలనిఆదేశాలు. పోలీసు స్టేషన్ సిబ్బంది యోగ క్షేమాలు అడిగి,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి గ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా నిబద్ధత కలిగి విధులునిర్వర్తించాలిఅని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరావు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ విద్యా సంస్థ వరద తెలుగు రాష్ట్రాలకు రూ.5కోట్ల విరాళం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు పొంగూరు సింధూర, పొంగూరు షరణి, ప్రసిడెంట్ కె. పునీత్ తదితరులు కలిశారు. ఆ మేరకు వరద బాధితుల సహాయార్థం చెక్‌ను అందజేశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సేవలను కొనియాడారు.

వరద బాధితుల పిల్లలకు నోట్ బుక్స్ వితరణ చేసిన ఆటోడ్రైవర్ సురేంద్ర

విశాలాంధ్ర-కావలి : విజయవాడ ప్రకాష్ నగర్లోని సిహెచ్.ఎస్.పి.ఆర్.ఎమ్ .సి ఎలిమెంటరీ స్కూల్లో 126 మంది విద్యార్థులకు కావలి పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్ సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర కావలిలోని శ్రీ రాఘవేంద్ర పేపర్ మార్ట్ వారి సహకారంతో ఒక్కొక్కరికి 10 నోట్ బుక్స్, ఒక పలక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగమణి, ఉపాధ్యాయులు డి.రమాదేవి,టి.అనీల్ కుమార్,వి.సూర్య కుమారి,బి క్రిష్ణ కుమారి,హెచ్.ప్రేమ వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగమణి మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాలతో పాటు ఈ ప్రాంతం కూడా నీట మునిగిందని తెలిపారు. అందరి ఇల్లల్లో,పాఠశాలలోని బుక్స్, ఇతర టేబుల్స్,వస్తుసాగ్రి మొత్తం తడిచి పాడైపోయాయని తెలిపారు. మా పాఠశాల పరిస్థితిని తెలుసుకొన్న సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దాత సహకారంతో విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్, పలకలు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆటో డ్రైవర్ సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ ద్వారా దాతల సహకారంతో ఇప్పటికే మూడు సార్లు విజయవాడ వరద బాధితులకు సేవలందించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ బుక్స్ వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. దీనికి సహకరించిన శ్రీ రాఘవేంద్ర పేపర్ మార్ట్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

కొమ్మలపూడి గ్రామంలో ఘనంగా గణపతి వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు : వినాయక చవితిని పురస్కరించుకుని మనుబోలు మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో వినాయక విగ్రహం వద్ద సర్పంచ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో 11 రోజులుగా నిత్యం పూజలు, ప్రధాన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. గురువారం రాత్రి మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద గ్రామస్తులు, దాతలు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రతి రోజు ఉభయ దాతలుగా ఏర్పడి పూజలు నిర్వహించారని గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో గణపతి విగ్రహాంను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్ బట్టా మస్తానయ్య, గ్రామ పెద్దలు, ఉత్సవ గ్రామ కమిటీ సభ్యులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు.. కేక్ కట్ చేసిన జనసేన నేతలు

విశాలాంధ్ర-కావలి: గ్రామసభల నిర్వహణలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు సాధించడం హర్షనీయమని కావలి జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ పేర్కొన్నారు. చెనాయి పాలెం పెద్ద పట్టపు పాలెం పంచాయితీ జనసేన నాయకులు గంగన గారి గిరిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పవన్ కళ్యాణ్ భవిష్యత్తు తరాల ఆశాకిరణమని ఈ 100 రోజు పాలనలో కావలిలో ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు గుంటుపల్లి కిష్టయ్య, గంగన గారి గిరిబాబు,జనసేన నాయకులు, సాయి, శివకుమార్ , రాంబాబు, డాన్,టిడిపి నాయకులు,ఎల్లం గారి ప్రసాద్,చిట్టిబాబు,పెంచలయ్య, రాంబాబు,రాము, గోవిందు,జయరాం,బిజెపి నాయకులు,పోల్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలోజనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపూర్ణ పౌష్టికాహారం..చక్కని ఆరోగ్యం..బత్తుల పద్మావతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ బాలల హక్కుల కమీషన్ ఆదేశాలను అనుసరించి పౌష్టికాహార మాసోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కందుకూరు పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్ నందు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరల్డ్ విజన్ స్వచ్చంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సీడీపీఓ కె. శర్మిష్ట అధ్యక్షతన కందుకూరు పట్టణంలో పౌష్టికాహార మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఈ సందర్భంగా మాట్లాడుచూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2018వ సంవత్సరములో రాజస్థాన్ లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని,అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుపుకుంటున్న పౌష్టికాహార మాసోత్సవాలు పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని ముఖ్యంగా బాల్యం అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభమవుతుందన్నారు. పిల్లలకి చక్కని ప్రవర్తనతో కూడిన నడవడికను నేర్పించాలని అదేవిధంగా పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందిస్తూ వారి మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడాలని చెప్పారు. బాలింతలలో రక్తహీనత, పిల్లలలో పోషకాహార లోపం ప్రధాన సమస్యలుగా ఉన్నదని అన్నారు. రక్తహీనత నుండి బయటపడటానికి అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న బాలమృతం,ఫోర్టీఫైడ్ రైస్, కందిపప్పు, రాగిపిండి,గుడ్లు,పాలు ఖర్జూరాలు,బెల్లం, వేరుసెనక చిక్కీలు, అటుకులు, ఆకుకూరలతో వండిన కూరలు పప్పు ఇవన్నీ క్రమం తప్పకుండా తీసుకొని పిల్లల శారీరక ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలలో, బాలింతలలో, పసిబిడ్డలను అనారోగ్య సమ స్యలు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. బాలల హక్కుల గురించి తల్లులకు అవగాహన కల్పిం చారు. పౌష్టికాహార లోపంతో తక్కువ బరువు ఉన్న 75 మంది చిన్నారులను గ్రోత్ మానిటరింగ్ ట్రాకింగ్ లో ఐసిడిఎస్ వారు గుర్తించిన ఒక్కొక్కరికి 1000 రూపాయలు విలువ చేసే న్యూట్రిషన్ కిట్లను అందజేసిన వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు అందించారు. ఈ సందర్భంగా వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తలు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. కార్యక్రమ అనంతరం స్థానిక భవిత కేంద్రం తనిఖీ చేసి పిల్లల రక్షణకు తగు చూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కందుకూరు సిడిపిఓ కె. శర్మిష్ట ,వరల్డ్ విజన్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ యెషయా, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ నిహారిక, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఇంటూరి పద్మావతి,మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఉలవపాడు సి డి పి ఓ అరుణ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు,అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు,వరల్డ్ విజన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

హార్టికల్చర్‌పై రైతులకు,ఎన్ఆర్ జిఈఎస్,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల తో సమావేశం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని మండల పరిషత్ సమావేశ హాలు లో గురువారం హార్టికల్చర్ పై జాతీయమహత్మగాంధీ ఉపాధి హామీ సిబ్బంది,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు,చిన్న సన్నీ కారు రైతులతో పిడి బి. శ్రీనివాసరావు 21 రకాల పుల్ల తోటల పెంపకానికి సంబంధించిన విషయం పై సమావేశంలో పి డి శ్రీనివాసరావు మాట్లాడుతు. సన్న చిన్న కారు రైతులకు 21 పుల్ల తోట ల(నిమ్మ,సపోటా,దానిమ్మ,ద్రాక్ష, వివిధ రకాలు) వ్యవసాయం చెసు కోనేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా అంద జెయడం జరుగుతుం దని,పెద్ద రైతులకు సబ్సిడీ మీద అందే జెయడం జరుగుతుందని తెలియజెసారు.

క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల స్థాయి విద్యార్థులను పాఠశాలల క్రీడా పోటీలకు ఎంపిక జరుగుతుందని స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు గురువారం ప్రకటనలో తెలిపారు 20వ తేదీ నుంచి 21వ తేదీ వరకు గండిపాలెంలోని ఏపిఆర్ఎస్ శాలలో విద్యార్థులు ఎంపిక జరుగును అన్నారు. మండలంలోని అన్ని జిల్లా ఉన్నత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ప్రధానోపాధ్యాయులు ఆటలలో పాల్గొనే విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయవలెను. మండల స్థాయిలో ఎంపికలు జరిగిన తర్వాత నియోజక వర్గ స్థాయిలో విద్యార్థులను క్రీడా పోటీలకు ఎంపిక చేస్తామన్నారు వివరాలకు ఉదయగిరి మండల కోఆర్డినేటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ జీడి సురేష్ బాబు 9398532202 ను సంప్రదించగలరు.

మెప్మా బజారును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ అనూష

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో (మెప్మా బజార్) ఈరోజు అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కే అనూష పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా పట్టణంలోని డ్వాక్రా మహిళలు వివిధ బ్యాంకులలో నుండి రుణాలు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు మరియు చిన్న చిన్న కుటీర పరిశ్రమల ద్వారా ఉత్పత్తులు చేస్తూ ఉంటున్నారు వారు చేసే ఉత్పత్తులు మెప్మా బజార్లో ప్రదర్శించి మరియు విక్రయిస్తారు. ఇందులో ప్రజలకు ఉత్పత్తులు తక్కువ ధరలకు అందుతాయి ఇక నుండి ప్రతి నెల మూడో వారం కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ మార్కెట్ నిర్వహించారు.

చాగణం అంగన్వాడి కేంద్రం లో పోషన్ మహన్ మాసోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సైదాపురం మండలం లోని చాగణం సెక్టార్ పరిధిలోని చాగణం లో సిడి పిఓ సునంద పర్యేక్షణలో సూపర్ వైజర్ ధనమ్మ అద్వార్యాన గర్భవతులకు బాలింతలకు,కశోరి బాలికలకు పౌ ష్టికాహారం పై అవగాహన కార్యక్రమంలో గర్భవతులు పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం వలన తల్లి, బిడ్డా క్షేమంగా వుంటా రని,బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రి పాలు తాగించాలని ఈ పాలు బిడ్డలకు అమృతంతో సమానమని, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపా లు తప్పని సరిగా ఇవ్వవలెనని బిడ్డకు రక్షణ అని 7 నెల నుండి 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనం ఆహారం ఇవ్వడంతో అభివృద్ధి అవుతారని, పౌష్టికాహా రం పై అవగాహన కల్పించారు.

శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న జిల్లా ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సిరిపి రెడ్డి సుమ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వేంచేసి యున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆలయాన్ని సందర్శించిన నెల్లూరు జిల్లా ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సిరిపిరెడ్డి సుమ గురువారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి గారు అతిధులకు ఆలయ మర్యాదలతో స్వాగత ఏర్పాట్లు చేయించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవార్ల దర్శనం కల్పించి వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు అనంతరం అతిథులను శ్రీ స్వామి అమ్మవార్ల శేషం వస్త్రంతో సత్కరించి ప్రసాదములు అందజేశారు. ఆలయ అర్చకులు వేద పండితులు అతిధులకు వేద ఆశీర్వచనం అందజేశారు.

విద్యార్థుల పిఇసి అకౌంట్ నుండి లక్ష రూపాయలు బదిలీ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. కాలేజీ యాజమాన్యం రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిధుల సేకరణలో భాగంగా ఇటీవల లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చింది. దీని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులు గత 4-5 రోజుల్లో లక్ష రూపాయలు వసూలు చేసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ " పి.ఇ.సి ఫౌండేషన్" తరపున "ఈనాడు" వరద బాధితుల అకౌంట్ కు బదిలీ చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కూడా విద్యార్థుల ఫౌండేషన్ తరపున ఎంతోమంది పేద విద్యార్థులకు,పేదలకు విద్య,వైద్య సహాయానికి నిధులు అందించారని ఆయన గుర్తు చేశారు.

పూర్తైన బాపూజీ నగర్ మెయిన్ డ్రైన్

విశాలాంధ్ర - కావలి :ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ముందు సమస్య తెలుసుకుని ఇచ్చిన హామీ మేరకు 300 వందల మీటర్ల కాంక్రీట్ కాలువ నిర్మించి జనతాపేట వరద కాలువతో అనుసంధానం, మరో రెండు రోజుల్లో పనులు పూర్తి హర్షం వ్యక్తం చేస్తున్న బాపూజినగర్ వాసులు 2017 సంవత్సరంలో దీనిపై అప్పటి తెదేపా సర్కార్ పెద్దలు సర్వే జరిపించి ప్రాంగణం మీదుగా జనతాపేట వరద కాలువతో అనుసంధానానికి నిర్ణయం, అప్పట్లోనే ఉదయగిరి-పెద్దపవని లింక్ రోడ్ పై కల్వర్టు నిర్మాణం అనుమతుల ప్రక్రియ, టెండర్లు ముగిసి పనులు ప్రారంభ దశకు వచ్చే సరికి ప్రభుత్వం మార్పు, అనంతరం ముందుకు కదలని పనులు మార్పు చేర్పులతో ఎన్నికలకు ఆర్నెల్లు ముందుగా మెయిన్ కాంట్రాక్టర్ ను బెదిరించి వైకాపా వ్యక్తులు పనులు మొదలెట్టినా మధ్యలోనే కాడి కింద పడేసి వెళ్లిన వైనం ఎన్నికల అనంతరం కేవలం 100 రోజుల్లో ప్రత్యేక శ్రద్ధతో మెయిన్ కాంట్రాక్టర్ చేత పనులు పూర్తి చేపించి మూడు దశాబ్దాల డ్రైన్ సమస్యకు చరమ గీతం పాడిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందిస్తున్న బాపూజినగర్ ప్రజానీకం.

ఆరోగ్యమే మహాభాగ్యం : సదస్సులో వక్తల ఉద్ఘాటన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆర్టీఎస్ లక్ష్మి కుమారి, డాక్టర్ పి. రత్నావళి విచ్చేశారు.కందుకూరు ప్రభుత్వ వైద్యశాల ఆయుష్ విభాగంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆర్ టి ఎస్ లక్ష్మి కుమారి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విశిష్టత, మనిషి తన జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులు , పౌష్టికాహారప్రాధాన్యత మొదలగు అంశాలను గూర్చి మాట్లాడారు. సెల్ ఫోన్ వాడకం వలన ప్రజల పైన చూపుతున్న రేడియేషన్ ప్రభావం దానివలన కలుగుతున్న నష్టాలు, నిద్రలేమి లాంటి సమస్యలు,నరాల బలహీనతలు మొదలైన అనేక అంశాలను గురించి విద్యార్థులలో చక్కటి అవగాహన కలిగించారు. హెూమియోపతి విభాగంలో మెడికల్ ఆఫీసర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పి. రత్నావళి మాట్లాడుతూ మనిషి శరీరమే అనేక అనారోగ్యాలను రిపేరు చేసే రక్షణ వ్యవస్థ అని,మనిషిని చుట్టుముట్టే అనేక రకాల అనారోగ్యాలను పోగొట్టి,మనిషిని మరలా ఆరోగ్యవంతుడిని చేసే శరీరంలోని రక్షణ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఒత్తిడిని తగ్గించుకుని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా రక్షణ వ్యవస్థను కాపాడుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు అనేక ప్రశ్నలను అడగడం ద్వారా తమ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ కరుణకుమార్,తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత, షేక్ షానాజ్ బేగం,కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ కె.వి.పద్మావతి , డాక్టర్ రామకృష్ణ తదితర అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగిసిన మండల స్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రీడోత్సవాలు...

విశాలాంధ్ర-మర్రిపాడు : మండల స్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రీడోత్సవాలు గురువారం ఉత్సాహంగా ముగిసాయి.క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన 110 మంది క్రీడాకారులకు సాహెూ ఫౌండేషన్ వారు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ,రాజేంద్ర కుమార్,ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జొన్నవాడ దేవస్థానంలో 3వ రోజు స్వభావు స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత" అనే థీమ్ కింద స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛతా హి సేవా (ఎస్ హెచ్ ఎస్) కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 సెప్టెంబర్, 2024 నుండి అక్టోబర్ 2, 2024 వరకు నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్, దేవదాయ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు ఆదేశముల మేరకు జొన్నవాడ దేవస్థానం నందు యాక్షన్ ప్లాన్ ప్రకారం మూడవ రోజు ప్రాకార మండపం గోడలు, యాగశాల, సప్త గోశాల, కళావేదిక, పరివార దేవత సన్నిధిలు, నవగ్రహాలు తదితర ప్రదేశాలను శుభ్రం చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధార్మిక సిబ్బంది, సెక్యులర్ సిబ్బంది మరియు పొరుగు సేవ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బెంగుళూరులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు గురువారం బెంగుళూరులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి స్వగృహంలో పలువురు తెదేపా నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నేటి కేక్‌ను కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు నుంచే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలను చేసిన గొప్ప వ్యక్తి కాకర్ల సురేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజారెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, గిరీష్ రెడ్డి, వంశి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఇర్షద్, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల పుట్టినరోజు వేడుకలలో పులిగుంట

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజల నాయకుడు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి కొనియాడారు. కాకర్ల సేవలను పలువురు నాయకులు పేర్కొన్నారు. గురువారం జలదంకిలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కాకర్ల పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు మందపల్లి మాల్యాద్రి, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, ఎంపీపీ జి. వెంకట రమణయ్య, ఎంపీటీసీ గొర్రెపాటి ఎలమందరెడ్డి, చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి,సొసైటీ మాజీ అధ్యక్షులు గ్రంధి రాజగోపాల్ గుప్తా, కొర్రపాటి రామారావు, టిడిపి ఐటి సెల్ నాయకులు ఏగూరి రఘు,మునగాల తిరుమలరెడ్డి, జాజల శివరామయ్య కంచర్ల వినోద్ పచ్చ పెంచలనాయుడు, తక్కోలు నారాయణరెడ్డి, మద్దూరి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలు, సొసైటీ సభ్యులకు కూడా తెలియని సమావేశాలు"

"పాలక వర్గం అరాచకాలు,సభ్యులు ఆవేదనలు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి లో ఎక్స అఫిషియో డిప్యూటి రిజిష్టర్ అఫ్ కొఆపిరేటివ్ సొసైటీ కావలి ఏడి మరియు నెల్లూరు ఏడి అధ్యక్షతన జరిగిన మత్స్యకార సంఘం యొక్క సంగ మహజన సభలో మత్స్యకార సంఘం మాజీ వజ్రల శ్రీనివాస్లు ప్రసిడెంట్ మాట్లాడుతూ 27/07/2022 వ రోజు న కొత్త పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి సొసైటీ నుంచి జనరల్ బాడీ సమావేశాలు కానీ సర్వసభ్య సమావేశాలు కానీ. పాలకవర్గం సమావేశాలు కానీ .సభ్యులకు వారు ఏవిధంగానూ తెలియజేయకుండా ప్రస్తుత పాలకవర్గం సభ్యులు .సభ్యులందరికీ తెలిపామంటూ జనరల్ బాడీ. సమావేశాలు జరిపామంటూ ఇచ్చిన తపుడు జనరల్ బాడీ రిపోర్టుల పైన ఫిషరి డిపార్ట్మెంట్ కావలి ఏడీ, నెల్లూరు ఏడీ కలువాయి సొసైటీ మత్స్యకార సభ్యులందరినీ పిలిచి ఏర్పాటుచేసిన జనరల్ బాడీ సభలో సభ్యులందరూ ప్రస్తుత పాలక వర్గం సభ్యులు మాకు ఏటువంటి మీటింగలకు సమాచారం ఇవ్వలేదని తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై సొసైటీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే సొసైటీ లో జరగని సమావేశాలకు. జరిగినట్టుగా కొంతమంది పాలకవర్గం సభ్యులు ఫోర్జరీ సంతకాలు చేశారని వాటిని ఫిషరీ డిపార్ట్మెంట్ ఏడిలు పరిశీలించి

అవి ఫోర్జరీ అని తెలినచో వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సొసైటీ సభ్యులు కోరారు. సంగ సభ్యులు ఎవరికి కూడా చెప్పకుండా వాళ్లకు ఇష్టమొచ్చిన పుస్తకాల్లో రాసుకుంటున్నారని మత్స్యశాఖ సంక్షేమ నెల్లూరు వారికి తెలియజేయగా వారి ఆదేశాల ప్రకారం .సంగ సభ్యులతో మహాసభ ఏర్పాటుచేయడం జరిగిందని సభలో వారు చెప్పిన అంశాలు అన్నిటినీ చర్చించి ఒక పుస్తకంలో రికార్డు చేయడం జరిగిందని. అలాగే వారు చెప్పిన విషయాలపై విచారణ జరిపి అవి నిజమైతే ఆంధ్రప్రదేశ్ సహకార చట్ట ప్రకారం పాలక వర్గం పై చేసిన ఆరోపణలు నిజమైతే వారి పాలకవర్గం రద్దు చేయమని పై అధికారులు సిఫార్సు చేయటం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి పాలక వర్గం హాజరుకాలేదు.

గురువిందపూడిలో పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-మనబోలు: మండలంలోని గురువింద పూడి అంగన్వాడి కేంద్రంలో గురువారం పోస్టికాహార మసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడి టీచర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలకు తల్లులకు కిషోర్ బాలికలకు అవసరమైన రక్తహీనత పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సైతం పలు అంశాలపై అవగాహన కల్పించారు. గర్భ వతులు ఐరన్ ఎక్కువగా లభించే మునగకూర గోంగూర వంటి ఆకుకూరలు బెల్లం రాగి వేరుశనగ వంటి చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అనిత, ఏఎన్ఎం అమరావతి, జ్యోతి, లక్ష్మి ,ఆయా తిరుపతిమ్మ, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబాకు వెండి కిరీటం అందజేత

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం స్వామికి రూ.30 వేల విలువ చేసే వెండి కిరీటం అందజేశారు. అమెరికాలో నివాసముంటున్న మనుబోలు మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి అల్లుడు, కుమార్తె కలికి రమేష్ రెడ్డి, రేణుకా దేవి దంపతులు వీరి కుమారులు శ్రీకర్ రెడ్డి,శ్రీచరణ్ రెడ్డిలు శ్రీ షిరిడి సాయిబాబాకు అలంకరణ కోసం వెండి కిరీటాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వీరి వితరణ పట్ల ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

అయ్యవారిపల్లిలో స్వచ్ఛత హి సేవ

విశాలాంధ్ర-వలేటి వారి పాలెం : మండల పరిది లోని అయ్యవారిపల్లిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయితీ సెక్రెటరీ డి.రవి కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చేతులు కడుక్కోవడం,పళ్ళు తోముకోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత మనం తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రజలు ఆరుబయట మలవిసర్జన చేయరాదని,ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శిరీష, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జె.శోభ, ఏఎన్ఎం విజయ కుమారి, ఎం ఎల్ హెచ్ పి అనూష, ఆశ వర్కర్ జి,ఆదిలక్ష్మీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్త ఉత్తర క్రియాలో జిల్లా నేత

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని కాగితాల్పూర్‌లో బిజెపి కార్యకర్త జోగి రాజేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన ఉత్తర క్రియల్లో జిల్లా నేత బొలా శ్రీనివాసులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజేష్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. రాజేష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొండాపురం : ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదిమూర్తి పురం గ్రామంలో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు జాగర్లమూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి విదేశాలలో మంచి అవకాశాలు ఉన్నా సొంత నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో స్వదేశానికి తిరిగి వచ్చిన కాకర్ల సురేష్ గత మూడేళ్లుగా ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి నేనున్నానంటూ సేవ చేయడం కాకర్ల సురేష్ కే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఐతా నారాయణ, మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు, పోలినేని మాల్యాద్రి, పాటిబండ్ల వేణు, కొల్లా రామకృష్ణ, ఎస్సీ నాయకులు ఒంగోలు శేషగిరి, యువనాయకులు ఐతా వెంకటేష్, అశోక్,చిమ్మిలి ప్రసాద్,మంచాల మన్మథరావు,బిల్లా హాజరత్, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకాణికి గుంజు రమేష్ అభినందనలు

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి కాకానిని నియమించడంతో వైయస్సార్ సేవాదళ్ జిల్లా సెక్రెటరీ గుంజి రమేష్ అభినందన తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతో పాటు,కందుకూరు నియోజకవర్గాన్ని కలిపి 11 నియోజకవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి డా కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నీయమించిన శుభ సందర్భంగా మా గోవర్ధన్‌కు హృదయ పూర్వక అభినందనలు.

పౌష్టికాహార మాసోత్సవాలు.గర్భవతులకు శ్రీమంతాలు

విశాలాంధ్ర -రాపూరు:మండలంలోని గోనుపల్లి సేక్టార్ పరిధి లోని రాంకూరు గ్రామంలోని అం గన్వాడి కేంద్రంలో గురువారం పోష క్ మహన్ మాసోత్సవాలలో బాగంగా సిడిపిఓ ప్రత్యక్ష పర్యవేక్షణలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి అద్వార్యాన జరిగిన కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా సిడి పిఓ సునంద మాట్లాడుతూ గర్భిణీలకు తల్లులకు కిషోర్ బాలికలకు అవసరమైన రక్తహీనత పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లు వెంకమ్మ,సుదర్శనమ్మ,రమ్య, మల్లి చివరి, సంపూర్ణమ్,అశా వర్కర్ విజయమ్మ,ఎంఎల్ హెచ్ పి హెక్సిబా, గర్భవతులు,బాలింతలు కిశోరి బాలికలు పాల్గొన్నారు. వేపినాపి సెక్టార్ పరిధిలోని గిలకపాడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ సౌజన్య పోషన్ మహన్ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గర్భవతులకు,బాలింతలకు కిశోరి బాలికలకు పౌష్టికాహారంపై పలు అంశాలపై అవగాహన కల్పించారు. గర్భవతులు ఐరన్ ఎక్కువగాలభించే మునగకూర గోంగూర వంటి ఆకుకూరలు బెల్లం రాగి వేరుశనగ వంటి చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు టి. అంకమ్మ,కె.కవిత,ఎఎన్ఎం,అశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన సీఎండి కె.సంతోష రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గెలుపు,ఓటములు ముఖ్యం కాదు పాల్గొనడమే మొదటి విజయం విద్యుత్ శాఖ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ టెన్నిస్ క్రీడలను జ్యోతి ప్రజ్వలనచేసి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచక్కటి ఏర్పాట్లను చేసిన ఆపరేషన్ సర్కిల్ నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీర్ వి విజయన్ వారి టీం కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉద్యోగస్తులు క్రీడలలో పాల్గొనడం చాలా మంచి శుభపరిణామం అని తెలిపారు.గెలుపు,ఓటములు ముఖ్యం కాదని క్రీడలలో పాల్గొనడమే మొదటి విజయం అని తెలియచేసారు. క్రీడలలో పాల్గొనడం, క్రీడలను తిలకించడం రెండు ముఖ్యమేనని తెలిపారు.క్రీడలు మానసికంగా ఉల్లాసాని స్తాయన్ని తెలిపారు. క్రీడాకారుడుకి ఒక ప్రత్యేక లక్షణం ఉంటుంది వారు గెలుపునుఓటమిని రెండింటిని చూడడం జరుగు తుంది. గెలిచినప్పుడు ఎలా సంతోషంగా ఉంటాడో ఓడిన ప్పుడు కూడ అంతే మనోధైర్యంతో విజయం వైపు అడుగులు వేస్తాడని తెలిపారు.ట్రాన్స్కో,జెన్కో, మూడు డిస్కామ్స్ నుంచివచ్చినక్రీడాకారులందరికి ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్(ఎఫ్ఏసి) వై.లక్ష్మీనరసయ్య, కృష్ణపట్నం చీఫ్ ఇంజనీర్ కె.సుధీర్ బాబు,చీఫ్ జనరల్ మేనేజర్ రెవిన్యూ ఇంటర్నల్ ఆడిట్ కోటశేఖర్ రాజా ధర్మజ్ఞాని, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, ట్రాన్స్కో ఎస్.ఈ. బి.వి.శేషారెడ్డి ,జిల్లా సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఎం.శ్రీధర్, నెల్లూరు క్లబ్ ప్రెసిడెంట్, సెక్రెటరీలు శివప్రసాద్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, జిల్లాలోని అన్ని డివిజన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార్ వడివేలు జిల్లా గేమ్స్సెక్రెటరీవేలు,నవీన్లు పాల్గొన్నారు.

కండలేరు నుండి చెన్నై తాగునీటి కోసం

500 క్యూసిక్‌లో నీటిని విడుదల చేసిన కురుగొండ్ల

విశాలాంధ్ర- రాపూరు: మండలంలోని కండలేరు(తెలుగు గంగ) హెడ్ రెగ్యులేటర్ నుండి చెన్నై తాగునీటి అవసరాలకు గురువారం పవర్ ప్లాంట్ యూనిట్ 2 నుండి 500 క్యూబిక్‌ల నీటిని వేంకటగిరి ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ విడుదల చేశారు. హెడ్ రెగ్యులేటర్ నుండి గతంలో 200 క్యూసె క్కుల నీటిని తిరుపతి తాగునీటి అవసరాలకోసం విడుదల చేస్తుండగా ఇప్పుడు చెన్నై నగరానికి తాగునీటి అవసరాలు నిమిత్తం మరో 500 క్యూసెక్కులు విడుదల చెసినట్లు తెలుగు గంగ ఇంజనేర్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ఎస్ఈ ఎం.వి. రమణారెడ్డి, ఈఈ పి.విజయ కుమార్ రెడ్డి, డిఈ ఎం.విజయరామిరెడ్డి, ఏఈ తిరుమలయ్య, మండల టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, మండల మాజీ సోసైటి చెర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికారప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, తెలుగు దేశం పార్ల మెంట్ జిల్లా మైనారటి ఉపాధ్యక్షు లు,మాజీ రాపూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ షేక్.ముక్తార్, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయుడు, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం, టిడిపి పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటీశ్వర నాయుడు, పంగిలి తెలుగు దేశం నాయ కుడు ఎల్లయ్య,మండల ఉపాధ్యక్షుడు కాజా మొహిద్దిన్, బిజెపి వేంకటగిరి నియేజక వర్గ ఇంచార్జి ఎస్ఎస్ ఆర్ నాయుడు, బిజెపి రాపూరు మండల అద్యక్షులు దూడల పెంచలయ్య,తెలుగు దేశం సంకల పాపయ్య,మహేష్, లక్కాకుల భాస్కర్ రాయల్, జనసేన వీర మహిళ అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సబ్జెక్టు బోధనకు ఇంటర్వ్యూ

విశాలాంధ్ర -రాపూరు:రాపూరులోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో తాత్కాలిక ప్రాతిపదికన కంప్యూటర్ సబ్జెక్టు బోదించుటకు ఎం సి ఏ,మరియు ఎం ఎస్ సి కంప్యూటర్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఈ నెల 23 వ తేది సోమవారం రాపూరు గర్నమేం ట్ డిగ్రీ కళాశాల నందు మౌళిక పరీక్ష (ఇంటర్వ్యూ) నిర్వహించడం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు హజర్ కావలయునని, పై సబ్జెక్టు నందు నిట్,సెట్,పిహెచ్ డి అభ్యర్థులకు ప్రాధాన్యత వుం టుందని వివరములకు ఫోన్ నెం బర్ 9441523273 తెలుసు కోవా లని ప్రిన్స్ పాల్ తెలియజేసారు.

విద్యుత్ మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలి-ఏఐటియుసి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మీటర్ రీడర్లకు ఎస్క్రోఅకౌంట్ ద్వారా సెప్టెంబర్ నెలలోవేతనాలు చెల్లించాలనిఎస్సీకి ఉత్తరవలు జారీచేసిన క్రింది స్థాయి అధికారులుకాంట్రాక్టర్లునిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని మీటర్ రీడర్స్ నాయకులు సిఎండి సంతోష్ రావుకి, విజయన్‌కు వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, మీటర్ రీడర్స్ ప్రధాన కార్యదర్శి హజరత్ వలి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణ,మీటర్ రీడర్స్ నాయ కులు వెంకటసుబ్బయ్య ఫిరోజ్, సుబ్బయ్య, విజయ్, నాని, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి విద్యుత్ సంస్థను నమ్ముకొని వెట్టి చాకిరి చేస్తున్న శ్రమకు తగిన వేతనం మీటర్ రీడర్లకు రావడం లేదని న్నారు. కాంట్రాక్టర్లు నిలువు దోపిడీ చేస్తున్నారని పోరాటాలు చేయగా సిఎండి మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారావేతనాలుచెల్లించాలని ఉత్తర్వులు జారీచేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల పోరాటం చేస్తామన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్స్ వస్తున్న తరుణంలో మీటర్ రీడర్స్ ఉద్యోగానికి బంగం కలిగే ప్రమాదం ఉంది కాబట్టి విద్యుత్ సంస్థను నమ్ముకొని గత 20 సంవత్సరాలు పైబడిపనిచేస్తున్న వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలసిన బాధ్యత ఇటు యాజమాన్యం ప్రభుత్వం పై ఉందని డిమాండ్ చేశారు.ఎస్కెహజరత్ వలి మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు తొత్తులుగా యాజమాన్యం వ్యవహరించటం చాలా దుర్మార్గమన్నారు. 3.60 పైసలు ఉన్న పీస్ రేటును పూర్తిగా అమలు చేయకుండా మీటర్ రీడర్స్ జీతాల నుంచి కాంట్రాక్టర్లు కోట్లలో దోచుకున్న పట్టించుకోకుండా కాంట్రాక్టర్ వత్తాసు పలుకుతుటంచాలా దుర్మార్గమన్నారు. మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించటం వలన మీటర్ రీడర్స్‌కు నిలువు దోపిడీనుంచి కొంత ఊరట కలుగుతుంది.కాబట్టి అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాసుపలక కుండా త్వరగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకోవద్దు: ఎస్ఐ ఎమ్మెస్ రాకేష్

విశాలాంధ్ర-మనుబోలు: విద్యార్థులు మారకద్రవ్యాలను అలవాటు చేసుకోవద్దని మనుబోలు జూనియర్ కాలేజీలో ఎస్సై రాకేష్ గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా మారక ద్రవ్యాలు కుమత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కావలి : భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన కావలి పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో కావలి రెడ్ క్రాస్ సౌజన్యంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ మోడీ పుట్టిన రోజున వివిధ సేవా కార్యక్రమాలు చేసే భాగంగా గురువారం శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంక టేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సి వి సి సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు పూనురు మాధవి రెడ్డి, బెల్లంకొండ మాల్యాద్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, పట్టణ కార్యదర్శి సుందరశెట్టి సుజి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాసులు, కిసాన్ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు భక్తవత్సల రెడ్డి,రాష్ట్ర కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ అనిత, గుపి కృష్ణ, మేదరమెట్ల మణిదీప్, దేవుండ్ల రాకేష్, వెంగళరావు, మేఘనాథ్, చేవూరు ప్రసాద్ , మట్ట మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు..

రాహుల్ గాంధీపై ద్వేషపూరిత వ్యాఖ్యలు గర్హనీయం-చేవూరు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాహుల్ గాంధీ పైకేంద్ర మంత్రులు బిజెపినాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ను ఖండిస్తూ నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్రెడ్డి పిలుపు మేరకు శాంతియుత ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఇండియా కూటమిపై ఉన్న అక్కస్సుతో లోక సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపైద్వేషపూరితఅమానవీయ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలాఉందనికాంగ్రెస్ శ్రేణులు విమర్శించాయి.పేద బడుగుమైనారిటీలు అల్పసంఖ్యాక వర్గాలు మహిళలపై దాడులను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే,తీవ్రవాద మతతత్వ వాదులు సైతం ఉచ్చరించని రీతిలోబిజెపి నాయకులు మాట్లాడటం వెనుక ప్రధాని మోడీహస్తంఉందన్నారు. ప్రజలందరూ గుర్తించారని, వెంటనే ప్రధాని మోడీ జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు నినదించాయి. బిజెపి నాయకత్వంపై పట్టుకోల్పోయిన విధంగా మోడీ ఉన్నారన్నారు. రాబోయే ఎలక్షన్లలో ఓటమి తద్యమని తెలిసి ఇలాంటి రెచ్చగొట్టే మాటలను వారి పార్టీ అవలంబిస్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి పూర్తిగా విఘాతం కలిగించే చర్యలుగా భావిస్తూ స్థానిక డిఎస్పికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎన్ మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జి కె.సంజయ్ కుమార్, పిగణేష్ బాబు, అల్లావుద్దీన్, మోహన్, మల్లి, మోహన్ నసీమాసయ్యద్, రాష్ట్ర మహిళా సెక్రెటరీ, లీగల్ సెల్ సుధీర్, నరేష్, రాజేషరెడ్డి, కిషోర్, రాజా, బాలయ్య, హుస్సేన్, సుబ్బారావు, భాష, హఫీజ్, యుగంధర్‌లు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : హీఫర్ ఇంటర్నేషనల్ , సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా పశుసంవర్ధకశాఖ వారి సహకారం తో ఈ పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు, మందులు, మినరల్ మిక్చర్స్, కాల్షియం, లివర్ టానిక్స్, నట్టల మందులు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 48 మంది రైతులు ఈ శిబిరంలో పాల్గొన్నారు, ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా ముత్తుకూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మల, పశువుల డాక్టర్లుగోవర్ధన్, రాజ్యలక్ష్మీ, సరితా, శివశంకర్ రెడ్డి, సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అధికారులు నాగేశ్వర రావు , రూపేష్ , మూర్తి , హైఫర్ ఇంటర్నేషనల్ అధికారులు డాక్టర్ శ్యామ్ కట్ట, డాక్టర్ గణేష్, లోకనాథ్, ఇమ్రాన్ , నిపుణుల సహకారంతో శిబిరం విజయవంతంగా పూర్తయింది.ఈ పశువైద్య శిబిరం నందు పెద్ద పశువులు 232, సన్న జీవాలు 68, కోళ్లు 342, కుక్కలు 8 వాటికి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ పైసా వైద్య శిబిరంలో నేలటూరు పాలెం చుట్టుపక్క గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన నిలిచేదెవరు?

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మండల కేంద్రమైన జలదంకి లోనిలేదోటి గంగమ్మ చెరువులో నిబంధనలనుఅతిక్రమించి, ఇసుక అక్రమరవాణా జరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని ఆయుకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువుకిందఎక్కడ బోర్లు వేసిననీళ్లు సుభిక్షంగావస్తాయి. కారణం ఈ చెరువులో నీళ్లు ఇంకి పరిసర ప్రాంతాలలోని బోర్లకు డోకా ఉండదు. చెరువు చిన్నదైనా ఆయికట్టుకు మించి పొలాలు సాగులో ఉన్నాయి. 140 ఎకరాలు ఆయికట్టు కాగా, దాదాపు5,6 వందలఎకరాలు వరి పంట సాగు అవుతుంది. వర్షం కురిసి ఈ చెరువులోకి నీరువచ్చినాకూడా,చెరువుకు ఉన్నరెండుతూములుమూసివేసి ఉంచినాచెరువులోని నీళ్లన్నీ భూగర్భంలోకి ఇంకిపోతాయి. ఈ చెరువు భూగర్భ జలాలు పెరగడానికి ఎంతోఉపయోగంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహము లేదు.ఇలాంటి చెరువులో ఇసుక ఖాళీ అయితే భూగర్భ జలాలు అడుగంటిపోయి సమీప పొలాలలో బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండాఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే సంబంధితశాఖల అధికారులు పట్టించుకోవడంలేదని రైతన్నలు పేర్కొంటున్నారు. అటు పాలకులు పట్టించుకోక ఇటు అధికారులు పట్టించుకో ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాటం లేదని రైతన్నలు అంటున్నారు.